


“అయిదేళ్ళయినా అదేమిటర్రా, ఆలు లేదు చూలు లేదు” చదువుతున్న భగవద్గీత మూసేస్తూ కళ్ళద్దాలపైనుంచి చూస్తూ అంది బామ్మ కనకమ్మ.

“పవిత్రమైన భగవద్గీతలో ఈ విషయాలు కూడా వుంటాయా? బామ్మా” వెళ్ళేవాడు ఆగి ప్రశ్నించాడు ప్రవీణ్.

“అదికాదురా! దాని కడుపున ఓ నలుసును ప్రసాదించమని వేడుకుంటున్నాను కృష్ణపరమాత్మను. ఏమి జాతకాలురా! ఉద్యోగాలంటూ పగలు నువ్వు పోతావు. రాత్రి డ్యూటీకి ఆమె వెళ్తుంది. కలిసి కాపురం చేసేది ఎప్పుడురా?” రాగం తీసింది కనకమ్మ.

“కలల్లో” కారెక్కి వెళ్ళాడు ప్రవీణ్.

ప్రవీణ్ నాన్న అమ్మ ఉత్తర భారతదేశంలో ఉద్యోగాలు. ప్రవీణ్‌కు అయిదు సంవత్సరాల క్రితమే వివాహం అయింది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు. మేనేజ్‌మెంట్ పొజిషన్లో వున్నారు. ఆమెకు అమెరికన్ యూరోపియన్ క్లయింట్లే ఎక్కువగా వుండటంతో వారి దేశ

కథ

# www. బామ్మ.కామ్

## డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి

కాల మార్పువల్ల రాత్రివేళల్లో డ్యూటీ అనివార్యమయింది.

తోడుగా వుంటుందని నాయనమ్మను తమ దగ్గరే వుంచుకున్నారు. పెద్ద బంగళా, పనిమనిషి, వంటమనిషి, రెండు కార్లు. ఎవరికి వారే బిజీ. తరచూ విదేశాలకు వెళ్ళిరావడం, ఇక్కడ వున్నపుడు ఫారిన్ కస్టమర్లతో బ్రేక్‌ఫాస్ట్ సమావేశాలు, లంచ్ కాన్ఫరెన్స్‌లు, డిన్నర్‌హోస్ట్ చేయడం, ప్రాజెక్ట్ పూర్తి కావడానికి, ‘టీమ్’ను ఉత్సాహపరచడం బిజీషెడ్యూలు. వైయుక్తిక జీవితం... అంతా ఇలా...!

బంగారు తీగతో రుద్రాక్షమాల చేయించి జపమాలగా బహూకరించాడు మనవడు ప్రవీణ్. జపమాలతో బాటు ఆలోచనలు ఆమె మెదడులో తిరుగుతుంటాయి. వీరి దినచర్య, రాకపోకలు అర్థంకావడం లేదు. ఏమిచేయాలో పాలుపోవడంలేదు. ఇద్దరూ ఆమెను ఎంతో ప్రేమగా పలకరిస్తారు.

ఆమె ధ్యాస, ధ్యానం అంతా వీరికి పిల్లలు కలగాలని పేరుపేరునా వేయి దేముళ్ళకు మొక్కుకుంటుంది.

ప్రవీణ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా మల్టీనేషనల్ కంపెనీలో చేరాడు. తన ప్రతిభా పాటవాలతో తక్కువ సమయంలో ప్రోగ్రాం మానేజర్‌గా ప్రమోట్ అయ్యాడు. జీతంలో మంచి ‘హైక్’ వచ్చింది. అతి త్వరగా డెలివరీ మేనేజర్ స్థాయికి ఎదగాలని నిరంతర కృషి. రమణి ఔట్‌సోర్సింగ్ కంపెనీలో బి.పి.వోగా చేరింది. ఓవర్‌సీస్ క్లయింట్ల కోసం రాత్రివేళ డ్యూటి తప్పడంలేదు.

ప్రవీణ్‌కు ఉదయాన్నే గంటలతరబడి క్లయింట్లతో కాన్ఫరెన్స్ కాల్స్ హడావుడి వుంటుంది. అది పూర్తి అయాక ఆఫీసుకు ప్రయాణం. రాత్రి డ్యూటీ నుంచి వచ్చిన రమణి నిద్రకు ఉపక్రమిస్తుంది. మధ్యాహ్నం లేచి షవర్‌బాత్ తీసుకొని రిలాక్స్ అవుతుంది. లాప్‌టాప్‌ముందు కూచొని ప్రవీణ్‌తో ఛాటింగ్‌లోకి వస్తుంది. మెసేజ్‌లు చూసుకొని స్నేహితులను పలకరిస్తుంది.

రాత్రి ప్రవీణ్ వచ్చేప్పటికి రమణి డ్యూటీకి వెళ్తుంది. వీకెండ్స్‌లోనే దాంపత్య విషయాలు. అదీ ఎక్కడా ప్రోగ్రాంలు లేకుంటేనే.

“ఇవేమి ఉద్యోగాలమ్మా, ఒక అచ్చటాలేదు ముచ్చటలేదు. ఏదో సత్రానికి వచ్చివెళ్ళినట్లుందేకాని ఇంటిచందంగాలేదు, ఏదైనా మాట్లాడదామనుకుంటే అలసిపోయి తోటకూరకాడలా వాలిపోతుంటారు” అంది బామ్మ.

“ఇంతింత జీతాలు ఇస్తూ వూరికే వదులుతారా బామ్మా! వాళ్ళు మా మెదడును నంజుకుంటారు” రమణి అంది నవ్వుతూ.

“పెద్దదాన్ని, ఇంట్లో వుండి, చూస్తూ వూరికే వుండిపోలేను. నాకిష్టం వుండదు. వాణ్ణి ఇవ్వాళ నిలదీస్తా, లేకపోతే నేను వెళ్ళిపోతా” బెదిరింపుగా అంది కనకమ్మ.

“బామ్మగారి కోపాన్ని ప్రవీణ్‌కు ఫోన్లో అందజేసింది తను ఆలోచనలో పడిపోయింది. నిజమే ఎంతగా జీవితం మారిపోయింది. ఏదో మిస్ అయిన భావన తొలిసారిగా కలిగింది.

ఇంటర్‌లో కెరీర్ తపన మొదలయింది. అమ్మ నాన్నల మోటివేషన్ ప్రసంగాలు, చదువుపట్ల అంకితభావాన్ని కలుగజేశాయి. రెసిడెన్షియల్ కాలేజీలో వుండటంతో మరో వ్యాపకాలు లేవు. శలవలు లేవు. పండగ సంబరాలు లేవు. ఆటలు లేవు. వున్న టార్గెట్ అంతా స్టేట్ ర్యాంకులమీదే! దానికితోడు నాన్న అమ్మ వచ్చివెళ్ళినప్పుడు ఊరించే

బంగారు కలల కెరీర్‌ను ఊహించుకుంటూ కాలం గడిచిపోయేది. అనుకున్నది సాధించాం అనే తృప్తి కలగని జీవితం. చదువు తర్వాత ఉద్యోగం, ఉద్యోగంలో వత్తిడి, ప్రతిరోజు భరించలేని వత్తిడితో ఇంకా ఇంకా లోపలి అంతశ్శక్తులను ప్రేరేపించి మంచి పెర్‌ఫార్మెన్స్ ప్రదర్శించి మంచి గ్రేడ్‌లోకి ప్రమోట్ అవాలని ప్రయత్నం. అంతంలేని పరుగు పందెం.

బామ్మ ఆవేదనలో అర్థం వుందనిపించింది. తమ శ్రమజీవితాన్ని ఎంతగా అర్థం చేసుకుంది. వినడానికి కొంచెం కఠోరంగా వున్నా యదార్థం వుందనిపించింది. రమణికి ఆఫీసుకు వెళ్ళబుద్ధి కాలేదు. తొలిసారిగా మనస్సు వికలమైంది. వెళ్ళి బామ్మ దగ్గరగా కూచుంది. రమణి తలమీద బామ్మ చెయివేసింది. బామ్మ వొడిలోకి రమణి వొదిగిపోయింది.

దుఃఖం పొరలి పొరలి వచ్చింది. ఎక్కిపెట్టి ఏడ్చేసింది. బామ్మ కంగారుపడలేదు. రమణి తలను నిమురుతూ వుంది.

ఏడుపు ఆగిపోయింది.

రమణి కనులు తుడుచుకుంది.

రమణి తల ఎత్తి బుగ్గలపై నుదిటిపై ముద్దులు పెట్టింది బామ్మ. రమణి బామ్మను వాటేసుకుంది.

"పిచ్చిపిల్ల! లే! వాడు వచ్చే వేళయింది!"

రెండు భుజాలు పట్టుకొని లేవదీసింది రమణిని.

హఠాత్సంఘటన వింత అనుభవాన్ని రేపింది రమణిలో. మనస్సు తేలిక పడినట్లయింది. తనకు తెలీకుండానే ఇంతటి మనోభాష తనలో వుందా? బద్దలై బయటికి వచ్చిందా? ఆశ్చర్యం కలిగింది రమణికి.

ఈరోజు ఆఫీసుకు రావడంలేదని మెయిల్ చేసింది. రమణిని స్నానం చేసి రమ్మంది బామ్మ. స్నానం చేస్తుంటే ఏదో హాయి వుందనిపించింది. చాలాసేపు ఆలోచనలు షవర్ చేశాయి. తనకు యిష్టమయిన ఫ్రెంచ్ ఫెర్‌ఫ్యూమ్ బాడీలోషన్‌తో స్నానించింది. వింత వింత పరిమళాలు వ్యాపించాయి. మనస్సు ఉల్లాసంతో నిండిపోయింది. స్నానించి వచ్చేప్పటికి దేముడిగది శుభ్రంచేసి పూలతో అలంకరించింది బామ్మ. పట్టుచీర కట్టుకరమ్మంది. పక్కనే కూర్చోబెట్టుకొని పూజ జరిపించింది. కొన్ని స్తోత్రపాఠాలు చదివించింది. చదవటం చాలా కష్టమనిపించింది. తప్పులు దొర్లుతున్నాయి. అన్నీ సంస్కృతంలో వున్నాయి. సర్దిచెప్తున్నది. పూజాకార్యక్రమాలు అన్ని రమణిచేత చేయించింది. వింత అనుభవంతో ఉత్సాహం కలిగింది. "ఏదైనా తప్పులు చదివితే అర్థాలు మారతాయట, దేవతకు కోపం వస్తుందటగా" భయం భయంగా అడిగింది.

"అందుకే 'యదక్షర పదభ్రష్టం అనే శ్లోకం నీవు చదివావు, దాని అర్థం తప్పులు చదివితే క్షమించమని" అర్థం చెప్పింది బామ్మ.

***

ప్రతి కార్పొరేట్ ఆఫీసులో మంచి వసతులతో, డైనింగ్ రూమ్, క్యాంటీన్, ఆరోగ్యంగా వుండేందుకు, రిలాక్స్ అయేందుకు జిమ్ వుంటాయి.

సహచర ఉద్యోగులు, సీనియర్సు అందరూ భోజనాల సమయంలో తారతమ్యాలు లేకుండా కలిసిపోతారు. ఒకరికొకరు తమ బాధలను వెళ్ళబోసుకుంటుంటారు. మిగతావారు మౌనంగా వింటుంటారు.

ఎంతకూ గర్భం రాలేదని సంవత్సరాలు గడిచిపోతున్నాయని ఆందోళన, సూటిపోటు మాటలు, ఇంట్లో ప్రశాంతత లోపించిందని కొలీగ్ లలిత వాపోయేది. కార్పొరేట్ ఆసుపత్రులలో పరీక్షలు పోలిసిస్టిక్ ఒవేరియన్ సిస్ట్ అని నిర్ధారణ, ఆపరేషను, ఇటు ఆఫీసులో పనివత్తిడి, ప్రాజెక్ట్ రూపకల్పనలో తలమునకలు.


పెద్దమొత్తంలో జీతం మొత్తం ఇస్తున్నానని, తన మాటకు విలువనివ్వని భర్త గురించి మనోహరి వాపోయింది.

హరిత తన భర్తతో ఆన్‌సైట్ కార్యక్రమంలో అమెరికా వెళ్ళి అక్కడ వున్నంతకాలం వేర్వేరు నగరాల్లో ఒకరు కాలిఫోర్నియాలో ఒకరు టెక్సాస్‌లో వుండిపోవడం వ్యక్తిగత జీవితానికి దూరం కావడం జరిగిందని హరిత వాపోయింది.

ఆన్‌సైట్ ప్రాజెక్ట్ పనిమీద యూరప్‌లో వుండిపోయినప్పుడు ఎంతో ప్రేమతో పెంచిన అమ్మ నాన్న తిరుపతి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే కనీసం శవాలను చూడటానికి రాలేకపోయామని మల్లిక భోరున ఏడ్చేసింది.

ఒక్కొక్కరు ఒక్కోరోజు భయంకర అనుభవాలను చెప్తుంటే వీరు కష్టాలను అధిగమించి వోర్చుకొని నిర్వహించే తీరు ఆశ్చర్యమేస్తుంది. కొందరు మానసిక వత్తిడికి లోనయి బాలన్స్ కోల్పోవడం దాని ప్రభావం జీవనసరళిపై పడడం కనిపిస్తోంది.

**పక్కనే కూర్చోబెట్టుకొని పూజ జరిపించింది. కొన్ని స్తోత్రపాఠాలు చదివించింది. చదవటం చాలా కష్టమనిపించింది. తప్పులు దొర్లుతున్నాయి. అన్నీ సంస్కృతంలో వున్నాయి. సర్దిచెప్తున్నది పూజాకార్యక్రమాలు అన్ని రమణిచేత చేయించింది. వింత అనుభవంతో ఉత్సాహం కలిగింది. ఏదైనా తప్పులు చదివితే అర్థాలు మారతాయట, దేవతకు కోపం వస్తుందటగా" భయం భయంగా అడిగింది.**



సిలికాన్
వాలీ
బంగారు
రంగులలో
నల్లరంగు
కూడా

వుంటుందనే వాస్తవం బాహ్య ప్రపంచానికి తెలీదు. బంగారు ధగధగల్లో నలుపు రంగు కనిపించదు. వీరి జీవితాల్లో ఎన్నో బ్లాక్ హోల్స్, బెర్ముడా ట్రయాంగిల్ లాంటివి చాలా చాలా.

***

వీకెండ్ పార్టీ జరుగుతుంది. అందరూ కాజువల్ దుస్తుల్లో రిలాక్స్ మూడ్‌లో వున్నారు. కొందరు డ్రింక్ చేస్తున్నారు. కొందరు రిథమ్ మ్యూజిక్ వింటున్నారు. కొందరు షేక్‌డాన్సు చేస్తున్నారు. వాతావరణం ఉత్సాహంగా వుంది.

ప్రాజెక్ట్ పూర్తి చేసుకున్నాక, డెలివరీ మేనేజర్ వ్యక్తం చేసిన సంతోషాన్ని ఆనందంగా యువ ఇంజనీర్ అందరికీ హుషారుగా చెప్తున్నాడు. తొలి విజయంగా అందరూ కంగ్రాట్స్ చెప్తున్నారు.

ఇంటాక్సికేటెడ్ మూడ్‌లో వున్న ప్రసాద్ గట్టిగా మాటను వత్తి పలుకుతూ "యూ గై, డోన్ట్‌బీ ఫూల్ మొదట్లో అట్లాగే మెచ్చుకుంటారు. తర్వాత, తర్వాత బాస్ జెలసీ ఫీలవుతాడు, నిన్ను సైడ్ చేస్తాడు. బీవేర్" హెచ్చరికగా వేలు చూపించాడు.

"కూల్‌డౌన్ యార్, డోన్ట్ బి ఎక్సైటెడ్" మరో మిత్రుడు ప్రసాదును ఓదార్చుతున్నాడు.

ఐ.టి.లో కూడా అధ్యయనం, మెచ్చుకోలు, వెన్నుపోటు, ఈగో, జెలసీ, పరమపదసోపానపటం వలెనే నిచ్చెనలు, పాముకాట్లు పుష్కలంగా వుంటాయి. వీటిని తట్టుకొని నెగ్గుకొచ్చేవారు కొందరు. ప్రసాద్‌లాగా డిప్రెషన్‌లో మునిగేవారు కొందరు చేదు అనుభవాల నీలినీడలు నైరాశ్యంలో కుంగదీస్తాయి కారణాలు అనేకం.

యాంత్రిక మనస్తత్వానికి భిన్నంగా మానవ సంబంధాలతో కూడిన

*"కన్నారు, పెంచి పెద్ద చేశారు. మరి వాళ్ళ అచ్చట ముచ్చట చూడొద్దుటే, మీ పాటికి మీరు అక్కడ, ఇక్కడ వీళ్ళేమో ఉరుకులు పరుగుల ఉద్యోగాలతో వూరేగుతున్నారు. బాగుంది వరస".*

*"మేం చేయాల్సిందేముందండీ, చక్కగా చదువుకున్నారు మంచి ఉద్యోగాలు, పుష్కలంగా జీతాలు, ఇంకేమికావాలి".*

*"అంతేలేవే! పుష్కలంగా జీతాలు! మనకు కనిపించేవి అవే!"*

'బాస్'ల పర్యవేక్షణ విజయవంతమైన టీమ్‌గా రూపొందుతుంది. వయసు అనుభవం, ప్రేమ తోడయితే మరింత పటిష్టమౌతుంది. టీమ్ సభ్యులు పనికి అంకితమయి అలసట ఫీల్ కాకుండా చేయగలుగుతారు.

చిన్నవయస్సులో 'బాస్' పీఠాన్ని పొందినవారు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ఇక్కట్లపాలు అవటం, చేయడం జరుగుతుంది. కొత్త విషయాలను ప్రోత్సహించడం, మెచ్చుకోవడం వారి సంస్కారాన్నిబట్టి వుంటుంది.

పార్టీ ముగింపు సందర్భంగా ప్రవీణ్ కలుగజేసుకొని ఫ్రెండ్స్ తరువాత సమావేశానికి నగరంలోని మన హైస్కూలు టీచర్లు, కాలేజీ లెక్చరర్‌లను ఆహ్వానించి సత్కరిద్దామని నా ఉద్దేశం. మీరేమంటారు?"

"ప్లీజ్, ప్రొసీడ్, వి యార్ విత్ యు" చప్పట్లతో అందరూ అంగీకారం తెలిపారు.

***

ఆస్ట్రో ఫిజిక్స్ మీద అంతర్జాతీయ సెమినార్‌లో పాల్గొనేందుకు ప్రవీణ్ నాన్నగారు, అమ్మగారు అహమ్మదాబాద్ నుంచి వచ్చారు. ఆయన సెమినార్ కార్యక్రమంలో పరిశోధన పత్రాల పరిశీలనలో మునిగిపోయారు. ప్రవీణ్ అమ్మగారిని సెమినార్‌కు ఆయనతో వెళ్ళకుండా నిలువరించింది. తన మనసులోని మాటలను, దాచుకోకుండా ఆమెకు చెప్పింది బామ్మ.

"కన్నారు, పెంచి పెద్ద చేశారు. మరి వాళ్ళ అచ్చట ముచ్చట చూడొద్దుటే, మీ పాటికి మీరు అక్కడ, ఇక్కడ వీళ్ళేమో ఉరుకులు పరుగుల ఉద్యోగాలతో వూరేగుతున్నారు. బాగుంది వరస".

"మేం చేయాల్సిందేముందండీ, చక్కగా చదువుకున్నారు మంచి ఉద్యోగాలు, పుష్కలంగా జీతాలు, ఇంకేమికావాలి".

"అంతేలేవే! పుష్కలంగా జీతాలు! మనకు కనిపించేవి అవే!"

"అదికాదండీ! మేమేం కొరవ చేశాం, చదివించాం, మంచిగా పెంచాం, ఉద్యోగాలు వచ్చాయి, పెళ్ళి చేశాం, ఇంకా ఏమి కొరవ చేశాం?"

"పిచ్చిదానా, వాళ్ళకు కొరవయింది మానవసంబంధాలే! కుటుంబ చిత్రం చిరిగిపోతున్నదే! యాంత్రిక మూసలోకి దిగబడిపోతున్నారు".

"ఆ! అందరి జీవితాలు, అట్లాగే వున్నాయి. రోజులు మారిపోయాయి".

"అట్లాగని చూస్తూ వూరికే వుండిపోవాలా? మార్పుని ఇంకా మంచిగా మార్చుకోవాలే, అప్పుడే మన పెద్దరికం ప్రయోజనం".

"ఏమో మారిన పరిస్థితులు మీకు అర్థంకావు" అంటూ లోనికి వెళ్ళింది ప్రవీణ్ అమ్మగారు.

గతంలో అనుకున్న విధంగానే నగరంలో నివసించే ఉపాధ్యాయులు లెక్చరర్‌లను వ్యక్తిగతంగా ఎవరికి వారు కలిసి ఆహ్వానించారు. యువకులు అందరూ శ్రద్ధ తీసుకున్నారు. తమకు దగ్గరగా వున్నవారిని ఎంచుకొని రాకపోకలకు తమ బాధ్యత తీసుకున్నారు.

అందరూ వస్తూనే నమస్కరిస్తూ, తమను తాము పరిచయం చేసుకుంటూ జ్ఞాపకాలను తవ్వుకుంటూ సంతోషంగా వున్నారు. అందరూ ఈ విధంగా



కలవడం అమితానందాన్నిచ్చింది. ఈ కార్యక్రమం ప్రపోజ్ చేసి, ప్రవీణ్‌ను అందరూ మెచ్చుకుంటున్నారు. ఒక స్కూల్ ఒక కాలేజి అని కాకండా తనకు తెలిసిన ఉపాధ్యాయులను యువకులు ఆహ్వానించడం ప్రత్యేకత. రిటైర్ అయి విశ్రాంత జీవితాన్ని పొందుతున్నవారే! యువతులు కూడా అదే ఉత్సాహం చూపించారు. సత్కార కార్యక్రమాలు పూర్తి అయాయి.

పెద్దవారయిన పాండురంగయ్య పంతులు లేచి నుంచుని అందరికి నమస్కరించారు "గుణాః పూజస్థానం గుణిషు నచలింగం నచవయః" మంచిగుణాలు కలిగిన సంస్కారవంతులు అయిన, చిన్నవారయినప్పటికి మీకు నా నమస్కారములు. కళ్ళలోంచి జలధారలు. అద్దాలు తీసి తుడుచుకున్నారు. మాట్లాడలేక కూర్చుండిపోయారు.

మరో ప్రధానోపాధ్యాయుడు సి.కె.యస్. లేచి నుంచున్నారు. అందరూ చప్పట్లు చరిచారు.

"పాఠాలు మంచిగా చెప్పామని మిమ్మల్ని చూస్తుంటే అనిపించింది. నా పిల్లలు ముగ్గురు విదేశాల్లోనే వున్నారు. అక్కడ మేము వుండలేని పరిస్థితులు, డబ్బుకు కొదవలేదు. ప్రేమలే కరువయ్యాయి. వృద్ధాశ్రమాలు శరణమయ్యాయి. జీవితసత్యాలు మీకు అందించలేకపోయాము. ఎస్సెన్స్ ఆఫ్ లైఫ్ నిరుపయోగంగా మిగిలింది" క్లుప్తంగా మాట్లాడారు.

మాథమెటిక్స్ లెజెండ్ గిరిజాశంకరం లేచి నుంచున్నారు. తెలిసినవారు చాలామంది వున్నారు. చప్పట్లు చరిచారు "మా శిష్యులు మేము ఊహించనంత ఎత్తుకు ఎదిగారు. చాలా చాలా గర్వంగా వుంది. క్రైసిస్ మేనేజ్‌మెంట్ స్కిల్స్ వలన వారి వారి సంస్థలు

# వచ్చేవారం నుంచి ఆరంభం

## ప్రొఫెసర్ ననుమాసస్వామి పరిచయం చేస్తున్న

# వృత్తి పురాణాలు

ప్రతి వృత్తికి ఓ పురాణం ఉంది.

ప్రత్యేకమైన సాంస్కృతిక నేపథ్యం ఉంది.

తనదైన ఔన్నత్యం ఉంది.

ఒకే వృత్తిని అనుసరించే అనేక కులాలున్నాయి. ఇందుకు తగ్గట్టు వృత్తిని అంటిపెట్టుకున్న కులాల సంస్కృతుల్లో భిన్నత్వం ఉంది. ఈ వైవిధ్యాన్ని చాటిచెప్పే అంశాలు వీటిలో ఉన్నాయి. ఈ వృత్తి పురాణాల్లో ఉత్పత్తి నైపుణ్యం, సామాజిక విజ్ఞానం, సంస్కృతి, కళలకు సంబంధించిన అంశాలు దాగున్నాయి. తరతరాలుగా మౌఖిక రూపంలో ప్రచారాన వున్న ఈ వృత్తి పురాణాలు శిష్టపురాణాల మాదిరిగా ఎక్కడా రికార్డు కాలేదు. తొలిసారిగా మౌఖికరూపంలో వున్న వీటిని లిఖితరూపంలోకి తీసుకువస్తున్నారు ననుమాసస్వామి. వీటి విశిష్టతని లోకానికి తెలియజేస్తున్నారు.

కులవృత్తి ఔన్నత్యం, ఆత్మగౌరవాల చిత్రీకరణే ఈ పురాణాల ప్రత్యేకత. భక్తితోపాటు వృత్తికి ప్రాధాన్యం ఇవ్వడమే వీటి విశిష్టత. శ్రామైక జీవన సంస్కృతిలోని ఉన్నతత్వమే వీటికి మూలం.

పనికి సముచిత గౌరవం ఇవ్వడమే వృత్తి పురాణాల్లో కనిపించే విలక్షణాంశం. ప్రత్యామ్నాయ సంస్కృతి నిర్మాణంలో వీటికి తగిన పాత్ర వుంది. ఇలా అనేక మేలిమి అంశాలతో ముడిపడి ఇప్పటివరకు వెలుగుచూడని వృత్తిపురాణాల గురించి 'ఆదివారం వార్త' పాఠకుల కోసం ధారావాహికంగా అందిస్తున్నాం.

**పల్లె ప్రాంతాల్లో మౌఖికరూపాన ప్రచారంలో వున్న కుల, వృత్తి పురాణాల్ని వెలికి తీసి రికార్డు చేస్తున్న ప్రొఫెసర్ ననుమాసస్వామి వచ్చేవారం నుంచి 'వృత్తి పురాణాల్ని' పరిచయం చేస్తారు.**

విజయవంతమయాయి. దివ్వెకింద చీకటిలా కొందరి కుటుంబ జీవితాలు క్లిష్టంగా మారాయి. పెద్దవారి అనుభవాలు జోక్యాలు అవసరం. వారి జీవితాలలోకి చూడాలి, కుటుంబ సంబంధాలు 'నీడ్ ఆఫ్ ద టైమ్'.

వక్తలు గంభీరమైన విషయాలలోకి పోతున్నట్లనిపించింది.

సభ నిశ్శబ్దంగా వుంది.

రామనాథశాస్త్రిగారు లేచారు.

"మాష్టారు మంచి పద్యం అందుకోండి" కంచి వరదం శ్రావ్యంగా పద్యం వినిపించారు శాస్త్రిగారు. అందరూ కోలాహలంగా చప్పట్లు చరిచారు.

"నాయనా, సంతోషంగా వుందిరా! మీరు అందరూ గొప్పవారు అయారురా! మన సంస్కృతీ సంప్రదాయాలకు దూరం కాకండిరా! వృత్తి ఒక ఆలంబన, మీ పనివత్తిడి నిరంతర ప్రవాహం, మునిగిపోకండి, ఒడ్డుకు చేరండి" శాస్త్రిగారు నాటకీయంగా చెప్పారు.

అధునాతన జీవనయానం డబ్బులు, ఆస్తులు కూడబెట్టి గొప్పగా జీవిస్తున్నామనే భ్రమలో వుంటుంది ఈ తరం. నిజానికి బతకడానికి, జీవించడానికి గల తేడా గమనించలేదు. అనుభవజ్ఞానరహితంగా బతికేస్తున్నాం. ఇప్పుడు సరికొత్త జీవిత నమూనాలు తయారవుతున్నాయి. ఇప్పుడు ఇక్కడ జాగ్రత్త గా అడుగులు వేయాలి. బ్రతుకు క్రమంలో వినియోగదారి మనస్తత్వం, లాభాపేక్ష మొదలయింది. తనకేమిటి ప్రయోజనమనే ధోరణి మొదలయింది. చివరాఖరికి కొనుగోళ్ళు, అమ్మకాలు కూడికలూ తీసివేతలూ ఇదే నేటి జీవితం. ద వర్చ్యూ ఆఫ్ సెల్ఫిష్‌నెస్.

అందరూ ఆలోచించాల్సిన సంధి సమయం.

"మనం ఎక్కువగా మాట్లాడుతున్నా మేమోనండి. ప్రేమతో పిలిచిన పిల్లల మనసుల్ని కలతపెడుతున్నా మేమో! మరోసారి మాట్లాడుకుందాం" శాస్త్రిగారు కల్పించుకొని అన్నారు.

"లేదు మాష్టారు, మీ ఆలోచనలు, సలహాలు ఆహ్వానించదగ్గవి. వాస్తవానికి అందరూ అనుభవిస్తున్నవే! పెద్దపెద్ద జీతాలు వస్తున్నాయి, ఖర్చులు, టాక్స్‌లు, టాక్స్ సేవింగ్స్, లోన్లు, క్రెడిట్‌కార్డులు, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ మెదళ్ళు పనిచేస్తున్నా, మా కాళ్ళకు మేమే సంకెళ్ళు వేసుకుంటున్నాం. కనిపించని బీభత్సం వెన్నాడుతున్నట్లనిపిస్తుంది" మరో యువకుడు వాపోయాడు.

"అదే గమనించాం నాయనా, అందుకే మా ఆవేదన. ఆప్యాయతల స్పర్శ దూరమయింది. మేము వృద్ధశరణాలయాలలో కాందిశీకులమైనాము. మా జీవితానుభవాలు నిరుపయోగమయ్యాయి. వైజ్ఞానికంగా మనం మొదటిదశలోనే వున్నాం. జాగరూకత అవసరం".

***

ఇంటికి వచ్చేప్పటికి, బామ్మ, ప్రవీణ్ అమ్మా నాన్న, రమణి ఏదో చర్చలో వున్నట్లనిపించింది ప్రవీణ్‌కు.

"నో మోర్ డిస్కషన్స్ ఇప్పటికే బుర్ర వేడెక్కింది".

"అదికాదురా మీ అమ్మా నాన్న నీ దగ్గరే వుంటారుట రిటైర్‌మెంట్ తర్వాత సర్వీసు ఎక్సెటెన్షన్ వద్దన్నారుట" బామ్మ ఉత్సాహంగా అంది.

"రాత్రి డ్యూటీ వుండే సర్వీసు వద్దన్నాను ప్రవీణ్!" రమణి తన నిర్ణయం తెలిపింది.

"ఏంది బామ్మ, మేధోమథనం చేశావే? రియల్లీ యు ఆర్ గ్రేట్!"